RNI-TELTEL/2017/72695

23 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :200

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## తెరపైకి బీసీ గణన..

### సుప్రీంకోర్టు ఆదేశాలతో కదిలిన రాష్ట్ర ప్రభుత్వం



స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఫిక్స్ చేసేందుకు

సుప్రీంకోర్టు ఆదేశాలతో కదిలిన రాష్ట్ర ప్రభుత్వం

ట్రిపుల్ టెస్ట్ తో కూడిన ప్రశ్నావళి సిద్ధం

సాంఘిక, విద్య, రాజకీయ అంశాలపై ప్రధానంగా అధ్యయనం

మే నెలలో కర్ణాటక బీసీ కమిషన్ తో భేటీ అయిన వకుళాభరణం బృందం

అక్కడి సర్వే తీరును పరిశీలించిన తెలంగాణ బీసీ కమిషన్ టీమ్

రాష్ట్రంలో త్వరలోనే జనగణన ప్రారంభానికి సన్నాహాలు

వివరాలు 2లో..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ ప్రభుత్వం బీసీ జనగణనకు సిద్ధమవుతోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు తేల్చాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ట్రిపుల్ టెస్ట్ తో కూడిన ప్రశ్నావళిని సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. బీసీ కమిషన్ ఈ పనిలో నిమగ్నమైంది. బీసీల్లోనూ కులాల వారీగా రాజకీయ ప్రాతినిధ్యంపై సర్వే చేపట్టనున్నది. చట్ట సభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని చర్చ జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం బీసీ జనగణనకు ఉపక్రమించడం చర్చనీయాంశంగా మారింది. బీసీ జనగణన ఆధారంగా గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని వార్డు, డివిజన్, సర్పంచ్, మున్సిపల్ చైర్మన్, మేయర్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంది. ఇప్పటి వరకు బీసీలకు స్థానిక సంస్థల్లో నిర్ణీత రిజర్వేషన్లు లేవు. సర్వేలో బీసీ జనాభా, గ్రామం లేదా మున్సిపల్ డివిజన్ లేదా వార్డులో వెనుకబడిన వర్గాల ఓటర్ల శాతం, విద్యార్హతలు, బీసీలకు లభిస్తున్న ప్రాతినిధ్యం, వారి ఆర్థిక స్థితి తదితర ప్రశ్నలు అడుగుతారని తెలుస్తోంది.

**మే నెలలో కర్నాటక వెళ్లిన కమిషన్**

బీసీ జనగణనపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ నేతృత్వంలో సభ్యులు సీహెచ్ ఉపేంద్ర, శుభప్రద్ పటేల్, కే కిషోర్ గౌడ్ నేతృత్వంలోని బృందం కర్నాటకలో పర్యటించింది. రెండు రోజుల పాటు అక్కడే ఉండి బీసీ జనగణన తీరును పరిశీలించింది. ప్రధానంగా బీసీల్లోని చేతి వృత్తుల వారి జీవన స్థితిగతులను విద్యా, రాజకీయ అంశాలను సాంఘిక పరిస్థితిని అక్కడ ఎలా అధ్యయనం చేశారనేది పరిశీలించింది. బీసీ

## విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లపై ఇస్రో ప్రకటన




- విక్రమ్, ప్రజ్ఞాన్‌లతో కమ్యూనికేషన్ పునరుద్ధరణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఇస్రో ట్వీట్
- ప్రస్తుతానికి వాటి నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదని స్పష్టీకరణ
- సంబంధాలను తిరిగి ఏర్పాటు చేసే ప్రయత్నాలు కొనసాగిస్తామన్న ఇస్రో

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చంద్రుడిపై పరిశోధనలు పూర్తి చేసిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రాణస్థితిలోకి వెళ్లిన విషయం తెలిసిందే. వాటిని తిరిగి క్రియాశీ లకంగా

వివరాలు 2లో..

## చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్ష సాధింపే

చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించిన తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ జరిగిందని వ్యాఖ్య

రాజకీయాల్లో ఇలాంటి తీరు సరికాదన్న తెలంగాణ శాసన సభ స్పీకర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయం చేయవద్దని హితవు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచా రం శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. చంద్రబాబు అరెస్ట్‌ను ఆయన ఖండించారు. ఈ అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. రాజకీయ

వివరాలు 2లో..

## ఎన్డీయేలో చేరిన కుమారస్వామి..

కూటమిలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామన్న నడ్డా



- అమిత్ షా, నడ్డాలతో కుమారస్వామి భేటీ
- ఎన్డీయేలో చేరినట్టు ప్రకటన
- పార్లమెంటు ఎన్నికలకు ముందు కర్ణాటకలో కీలక పరిణామం

వివరాలు 2లో..

## బీఆర్ఎస్‌లో చేరిన గ్రేటర్ బీజేపీ మాజీ అధ్యక్షుడు

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన వెంకటరెడ్డి

సతీమణి, బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మావతి తో కలిసి చేరిక

43 ఏండ్లు గా పనిచేస్తున్నా గుర్తింపు లేదంటూ కంటతడి



వివరాలు 2లో..

## గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుమల

తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

నేటి రాత్రి 7 గంటల నుంచి స్వామివారికి గరుడ సేవ

శ్రీదేవి భూదేవి సమేతంగా ఊరేగుతున్న మలయప్పస్వామి

లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇవాళ రాత్రి 7 గంటలకు గరుడ సేవ ప్రారంభమైంది. గరుడ సేవ విశిష్టత దృష్ట్యా లక్షలాది భక్తులు తిరుమలకు తరలివచ్చారు. దాంతో తిరుమల కొండపై ఈ ఉదయం నుంచే విపరీతమైన భక్తుల రద్దీ నెలకొంది. గరుడుని రెక్కలను జ్ఞాన, వైరాగ్యాలకు ప్రతిరూపాలని చెబుతారు. గరుడుని అధిష్టించిన స్వామివారిని దర్శిస్తే సర్వ

వివరాలు 2లో..





## కుల గణన నుంచి దృష్టి మళ్లించడానికే మహిళా బిల్లును తీసుకువచ్చారు

మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చిన కేంద్రం

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్

స్వాగతించిన రాహుల్ గాంధీ

ముందు కుల గణన, డీలిమిటేషన్ సమస్యలు పరిష్కరించాలని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తూనే కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో కుల గణన డిమాండ్ నుంచి దృష్టి మరల్చడానికి మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చారని ఆరోపించారు. ఇది ప్రజలను దారిమళ్లించే ఎత్తుగడ అని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఫిక్స్..!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశ రాజధాని ఢిల్లీలో ( శుక్రవారం ) జరిగిన తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం ముగిసింది. అభ్యర్థుల ఎంపికపై నిన్న , ఇవాళ సుదీర్ఘంగా ఈ కమిటీ చర్చించింది. అభ్యర్థుల జాబితాపై కసరత్తు పూర్తైనట్లు టాక్. అయితే టికెట్ కేటాయింపులపై

వివరాలు 2లో..

## బెదిరించి.. బుజ్జగించి దారికి తెస్తున్నమంత్రి



మధ్యాహ్నం వరకు కొనసాగిన స్టేషన్ లొల్లి

ఒక్కటైన కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య

లోనికి వెళ్లిన జనగామ నియోజకవర్గ లీడర్లు!

ముగ్గురిలో టికెట్లు ఎవరికి కేటాయిస్తారో...?

వివరాలు 2లో..

# తెరపైకి బీసీ గణన..

- మొదటి పేజి తరువాయి
జనగణనకు వారు ఉపయోగించిన ప్రశ్నావళిని పరిశీలించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఎలా పాటించారనేదీ అధ్యయనం చేసింది.

ఏమిటీ ట్రిపుల్ టెస్ట్..?

బీసీ గణన సందర్భంగా వెనుకబడిన వర్గాల సాంఘిక, రాజకీయ, విద్య అంశాలను పరిశీలించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మూడు అంశాలను ప్రధానంగా తీసుకోవాలని సూచించింది. దీనిపైనే బీసీ కులగణన సందర్భంగా ఫోకస్ చేయనున్నట్టు సమాచారం. ఈ మేరకు ప్రశ్నావళిని కూడా తెలంగాణ బీసీ కమిషన్ సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. "రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశం ప్రకారం మరియు సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లను నిర్ణయించే పనిలో బీసీ కమిషన్ ప్రస్తుతం నిమగ్నమై ఉంది."అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు చెప్పారు.

# బెదిరించి.. బుజ్జగించి దారికి తెస్తున్నమంత్రి

బీఆర్ఎస్ లో టికెట్లు దక్కని అసంతృప్తులను దారికి తెచ్చుకునేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఇవాళ స్టేషన్ ఘన్ పూర్, జనగామ సెగ్మెంట్ల నేతలతో చర్చలు జరుపుతున్నారు. మధ్యాహ్నం వరకు స్టేషన్ ఘన్ పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మధ్య సయోధ్య కుదిర్చారు. కొంత కాలంగా కొంత కాలంగా ఉప్పు నిప్పులా కొనసాగుతున్న ఇద్దరు మాజీ డిప్యూటీ సీఎంలు కేటీఆఆర్ చొరవతో ఒక్కటయ్యారు. సిట్టింగులకు సీట్లు కేటాయించిన కేసీఆర్ స్టేషన్ ఘన్ పూర్ స్థానాన్ని రాజయ్యకు కాకుండా కడియం శ్రీహరికి కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో రాజయ్య తీవ్రంగా కలత చెందారు. ఒక దశలో కార్యకర్తల సమక్షంలోనే బోరున విలపించారు కూడా.. ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగిన విషయం తెలిసిందే. రాజీ కుదిర్చేందుకు వెళ్లిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసేందుకు కూడా రాజయ్య నిరాకరించారు. చాలా సేపు రాజయ్య ఇంటి వద్ద వేచి ఉన్న పల్లా నిరాశతోనే వెనుదిరిగారు. ఇవాళ మంత్రి కేటీఆర్ మంత్రాంగం మాత్రం ఈ విషయంలో ఫలించింది. ఇద్దరు నేతలను ప్రగతి భవన్ కు పిలిపించి చర్చలు జరిపారు కేటీఆర్. రాజకీయ భవిష్యత్ కు గ్యారెంటీలు ఇచ్చారు. కడియం గెలుపుకోసం పనిచేయాలని రాజయ్యకు సూచించారు. ఆ తర్వాత ఇద్దరితోనూ చర్చించి సయోధ్య కుదిర్చారు.

**జనగామ లీడర్లతో కేటీఆర్ భేటీ**

జనగామ టికెట్ ను పెండింగ్ లో పెట్టిన విషయం తెలిసిందే. ఇక్కడ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి ఈ స్థానాన్ని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ ఈ ముగ్గురు నేతలను ఇవాళ ప్రగతి భవన్ కు పిలిపించారు. మధ్యాహ్నం ఈ ముగ్గురు నేతలు కేటీఆర్ తో భేటీ అయ్యారు. వీరి మధ్య సయోధ్య కుదిర్చిన తర్వాత టికెట్ ఎవరికి కేటాయిస్తారనేది తేలనుంది.

# బీఆర్ఎస్‌లో చేరిన గ్రేటర్ బీజేపీ మాజీ అధ్యక్షుడు

**హైదరాబాద్** : బీజేపీకి ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు వెంకట రెడ్డి, ఆయన సతీమణి, బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మావతి రెడ్డి రాజీనామా చేశారు. కేటీ ఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. అంబర్ పేట టికెట్ ఆశించిన తనకు న్యాయం జరగడం లేదని కలత చెందే రాజీనామా చేశారు. ఈ విషయమై బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డిని కలిసేందుకు యత్నించగా ఆయన నిరాకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గతంలో రెండు సార్లు బీజేపీ గ్రేటర్ అధ్యక్షుడిగా పనిచేశానని, రెండు సార్లు మలక్ పేట నుంచి పోటీ చేశానని, ఈ సారి అంబర్ పేట అసెంబ్లీ టికెట్ ఆశించానని వెంకట రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని కిషన్ రెడ్డితో చర్చించేందుకు యత్నించారం టూ కన్నీరు పెట్టుకున్నారు. తాను ఎవరినీ నిందించడం లేదని, సముచిత స్థానం దక్కనందునే పార్టీని వీడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి పంపుతున్నట్టు తెలిపారు.

# మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం టౌన్ ఎస్ఐ రామాంజనేయులు...



ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్ గౌడ్...

మహిళమణులతో ఘనంగా నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమం...





మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని టౌన్ ఎస్సై రామాంజనేయులు, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారంగుల అంజన్న గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు శ్రీ రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణనాధుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పది రూపాయలకు మూడు కేజీలు, రెండు కేజీలు లక్కీ డ్రా లో పాల్గొని విజేతలను ఎంపిక చేశారు. మూడు కేజీల లడ్డు భూమా ఐయేషా, రెండు కేజీల లడ్డు సట్టు వెంకటరమణ లు గెలుచుకోవడంతో వారికి లడ్డూలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయకుని నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాల వద్ద ప్రతి ఒక్కరికి లడ్డు పాట పాడాలని కోరిక ఉంటుంది అని కానీ అది కొంతమందికే నెరవేరుతుంది అని అన్నారు. శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ వారు ధనిక పేద తేడా లేకుండా అందరూ పాల్గొనే విధంగా పది రూపాయల కె లడ్డు కైవసం చేసుకోవచ్చు అనే వినూత్న కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టౌన్ ఎస్సై రామాంజనేయులు రెడ్డి, అంజన్ గౌడ్ లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.అంతేగాక కుంకుమ పూజలు నిర్వహిస్తే మహిళమణులు ఎంతో చక్కగా పాల్గొని విజయవంతం చేశారు. పిల్లలతో చక్కని డాన్స్ ప్రోగ్రాంలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.







# ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు మరోసారి గడువు పొడిగింపు.

**చివరి తేది సెప్టెంబర్ 30తో ముగియునున్న అడ్మిషన్ల ప్రక్రియ**

**ఒకే ఏడాది లో ఇంటర్ పూర్తి**

**14 సంవత్సరలు నిండినవారు పది రాసుకునే చాన్స్**

**లక్ష్య డిస్టేన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్...**

ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం 2023 -24 విద్య సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల స్వీకరిస్తున్నట్లు. లక్ష్యడిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు వారు మట్లాడుతు దూర విద్య తో ఉద్యోగ ఉపాధి అవకాశాలకు దగ్గర కావాలని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాల ఆయన మాట్లాడారు. 14 సంవత్సరాలు నిండిన వారు చదవడం రాయడం వస్తే పదవ తరగతి పరీక్ష రాసుకునే అవకాశం ఉందని, అదేవిధంగా ఇంటర్ ను ఒకే సంవత్సరంలో పూర్తి చేయవచ్చని తెలిపారు. పలు కారణాలతో చదువు మధ్యలో నిలిపివేసిన వారు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరుద్యోగులు మహిళలు ప్రజా ప్రతినిధులు ఓపెన్ కోర్సుల ద్వారా అర్హతలను పెంచుకోవచ్చని సూచించారు. అదేవిదంగా గ్రూపులు ఎంపీసీ, బీఐపీసీ,సైన్స్ ఆర్ట్స్ గ్రూపుల ద్వారా ఆయా గ్రూప్ లలో చెరవొచని అన్నారు అదేవిధంగా ఈ సర్టిఫికేట్ ద్వారా పై చదువులకి మరియు ప్రభుత్వ ప్రమోషన్స్ ఈ సర్ఫికేటే ఉపయగపడుతుంది అని. ఈనెల 30వ తేదీ అడ్మిషన్లకు చివరి రోజుని పూర్తి వివరాలకు లక్ష్య డిస్టెన్స్ అకాడమీ నయా నగర్ బ్రిలియంట్ స్కూల్ పక్కన సెల్ నెంబర్ 9542107771, 7981528312 ను సంప్రదించాలని కోరారు.




## ఎన్డీయేలో చేరిన కుమారస్వామి..

**హైదరాబాద్** :కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుం ది. ఎన్డీయే కూటమిలో జేడీఎస్ పార్టీ చేరింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో ఈరోజు ఢిల్లీలో జేడీఎస్ అగ్రనేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి భేటీ అయ్యారు. వీరి సమావేశం ముగియగానే ఎన్డీయేలో చేరినట్టు కుమారస్వామి ప్రకటించారు. పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఎన్డీయేలో జేడీఎస్ చేరడంతో కర్ణాటక రాజకీయాలు ఏ విధంగా మారబోతాయో అనే ఆసక్తి నెలకొంది. అయితే సీట్ల షేరింగ్ కు సంబంధించి మాత్రం ఎలాంటి వివరాలు వెల్లడి కాలేదు.

ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా జేపీ నడ్డా స్పందిస్తూ... ఎన్డీయేలో భాగస్వామి కావాలని జేడీఎస్ నిర్ణయించుకోవడం సంతోషకరమని చెప్పారు. వారిని ఎన్డీయే కూటమిలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. న్యూ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా అనే ప్రధాని మోదీ విజన్ ను ఈ చేరిక మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు.

## విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లపై ఇస్రో ప్రకటన

- మొదటి పేజి తరువాయి
మార్చడానికి ఇస్రో శాస్త్రవేత్తలు ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా భారత అంతరిక్ష సంస్థ ఓ ట్వీట్ చేసింది. విక్రమ్, ప్రజ్ఞాన్‌లు మేల్కొన్నాయా? అనే విషయం తెలుసుకోవడానికి వాటితో కమ్యూనికేషన్ పునరుద్ధరణ ప్రయత్నాలు చేశామని, కానీ వాటి నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదని పేర్కొంది. వాటితో సంబంధాలను తిరిగి ఏర్పాటు చేసే ప్రయత్నాలు మాత్రం కొనసాగిస్తామని తెలిపింది. చంద్రయాన్-3 ప్రయోగం నేపథ్యంలో విక్రమ్, ప్రజ్ఞాన్‌లు పద్నాలుగు రోజులే పని చేస్తాయి. ఆ తర్వాత అక్కడ సూర్యాస్తమయం కావడంతో రోవర్‌ను ఈ నెల 2న, విక్రమ్‌ను 4న నిద్రాణస్థితిలోకి పంపించారు. చంద్రుడిపై రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు 120 నుంచి 200 డిగ్రీల సెల్సియెస్‌కు పడిపోతాయి. అంతటి శీతల పరిస్థితుల్లో ఇవి పని చేసే అవకాశాలు లేవు. అయితే ప్రస్తుతం చంద్రుడి దక్షిణ ధృవంపై తిరిగి సూర్యోదయం కావడంతో కమ్యూనికేషన్ పునరుద్ధరణకు ఇస్రో చర్యలు తీసుకుంటోంది.

## గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుమల

- మొదటి పేజి తరువాయి
పాపహరణం జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకే వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవకు అత్యంత ప్రాశస్త్యం ఉంటుంది. కాగా, ఇవాల్టి గరుడ సేవను పురస్కరించుకుని గ్యాలరీల్లోనే రెండు లక్షల మంది భక్తులు ఉండగా, వెలుపల కూడా పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. దాంతో తిరుమాడ వీధులు కిటకిటలాడుతున్నాయి. గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు ఊరేగుతుండగా, భక్తుల గోవింద నామస్మరణతో తిరుమల కొండ మార్మోగిపోతోంది.

## కుల గణన నుంచి దృష్టి మళ్లించడానికే మహిళా బిల్లును తీసుకువచ్చారు

- మొదటి పేజి తరువాయి
మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడానికి ముందు జనాభా గణన ఆవశ్యకత, డీలిమిటేషన్ సమస్యను పరిష్కరించాల్సి ఉందని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. "చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కోటా మంచిదే. కానీ కుల గణన, డీలిమిటేషన్ అంశాలు కూడా ముఖ్యమైనవే. ముందు వాటిని పరిష్కరించడంపై కేంద్రం శ్రద్ధ చూపాలి" అని వ్యాఖ్యానించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కు వీలు కల్పించే బిల్లుకు పార్లమెంటు ఉభయసభలు ఆమోదం తెలిపాయి. దీనిపై దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది.

## చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్ష సాధింపే

- మొదటి పేజి తరువాయి
కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ జరిగిందని, రాజకీయాల్లో ఇలాంటి తీరు సరికాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయం చేయకూడదని సూచించారు. రాజకీయం అంటే కక్షలు, కుట్రలు కాదని గుర్తించాలన్నారు. కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టై, రాజమండ్రి కేంద్రకారాగారంలో ఉన్న విషయం తెలిసిందే. ఆయన క్వాష్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. మరోవైపు సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం రెండు రోజుల సీఐడీ కస్టడీకి అప్పగించింది.

## తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఫిక్స్..!

- మొదటి పేజి తరువాయి
వార్ రూంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్, నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మధ్య వాడీవేడి చర్చ జరిగినట్ల తెలుస్తుంది. 60 శాతానికి పైగా ఏకాభిప్రాయంతో అభ్యర్థులను స్క్రీనింగ్ కమిటీ ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. అవసరాన్ని బట్టి మరోసారి ఈ కమిటీ సమావేశం కానుంది. పూర్తి జాబితాను కాంగ్రెస్ పార్టీకి , కేంద్ర ఎన్నికల కమిటీకి స్క్రీనింగ్ కమిటీ సిఫారసు చేసినట్లు సమాచారం.

నిన్న ( గురువారం ) సాయంత్రం మురళీధరన్ అధ్యక్షతన సమావేశమైన స్క్రీనింగ్ కమిటీ అర్ధరాత్రి వరకు చర్చించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేసుకున్న వివాదరహిత నేతల జాబితాను ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీకి పంపాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. పోటీ తీవ్రంగా ఉన్న చోట్ల అసంతృప్తులు, రెబల్స్ తయారు కాకుండా కాంగ్రెస్ అధిష్టానం నజర్ పెట్టింది. వీలైనంత త్వరగా అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ స్పీ గా అడుగులు వేస్తోంది. అయితే, వచ్చే వారం మరోసారి స్క్రీనింగ్ కమిటీ భేటీ అయ్యే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని 63 నియోజక వర్గాలపై కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. ఈ మీటింగ్ ఐదు గంటల పాటు స్క్రీనింగ్ కమిటీ సమాలోచనలు చేశారు.

# ఓంకార్ నగర్ వాసులకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలి



**శుభ తెలంగాణ :** ఏంసిపిఐ( యు )మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజనల్ ఇంజనీర్ కి వినతి పత్రం అందజేస్తున్న నాయకులుమియాపూర్ టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ పరిధిలోని ఓంకార్ నగర్ వాసులకు విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఈరోజు డివిజనల్ ఇంజనీర్ (%ఔజు%) గారికి ఎం సిపిఐ (యు ) మియాపూర్ డివిజన్ తరపున నుండి వినతి పత్రం అందించడం జరిగింది. ఎం సిపిఐ యు( యు ) డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్లోని ఓంకార్ నగర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పేద ప్రజలు అనేక సంవత్సరాల నుండి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. వారు వెలుతురు లేక, విషపు పురుగులతో రాత్రిపూటల మహిళలు సైతం బయటికి వెళ్లాలంటే చీకట్లో భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున మీరు సందర్శించి మానవత దృక్పథంతో ఆలోచించి వారికి విద్యుత్ వినియోగం గురించి ఇంటింటికి మీటర్లు ఇవ్వాలని. గతంలో అనేక సంవత్సరాల నుండి అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా ఓంకార్ నగర్ వాసులకు ఇంటింటికి విద్యుత్ మీటర్లు ఇచ్చి చీకటిలో జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెలుతురు ఇచ్చి ఆదుకోవాలని డి ఇ (%ఔజు%) గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, డివిజన్కార్యదర్శి వర్గ సభ్యులు జి లలిత, సభ్యులు బి.అరుణ , ఇషాక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఓటు చైతన్య సదస్సు




**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ** :నియోజకవర్గం లో బహుజన యువగళం పేరిట నిర్వహించినటువంటి ఓటు చైతన్య సదస్సుతోపాటు విద్యార్థుల కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం చాలా పెద్ద ఎత్తున ఇబ్రహీంపట్నం కేంద్రంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది.

18 సంవత్సరాలు నిండినటువంటి యువతీ, యువకులు ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఓటును చాలా పవిత్రంగా భావించి ఈ విద్యార్థుల కోసం, బహుజన మహనీయులు కోరుకున్న నూతన సమాజాన్ని స్థాపించడం కోసం ఉపయోగపడే నిఖార్సయిన నిజమైన,నాయకున్ని నిజాయితీగా ఎన్నుకోవడంలో విద్యార్థులది యువకులది కీలకమైన పాత్ర అని, బహుజన యుగలం అధ్యక్షుడు జంగిలి ప్రశాంత్ కుమార్ అన్నారు.

విద్యార్థులు యువకులు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. అదే విధంగా విద్యార్థులు మంచి చదువులు చదివి తమ లాక్ష్యాలను, తమ తల్లిదండ్రులను ఆశయాలను, సాదించేందుకు నిరంతరం శ్రమించి తమ కలలను సహకారం చేసుకోవాలి అని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఈ బహుజన యువగలం తెలంగాణ రాష్ట్ర నలుమూలల వ్యాపింప చేయడం జరుగుతుంది.ప్రతి విద్యార్థి పక్షాన,ప్రతి నిరుద్యోగి పక్షాన,ప్రతి ఒక్క ఉద్యోగ సమస్యల పట్ల ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాల పక్షాన ఈ బహుజన యువగలం గళం విప్పుతూనే ఉంటుందని

అందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది.

అదేవిధంగా ,బహుజన యువగళం ప్రజల సమస్యలను తెలుసుకుని కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజ్, ఇంజినీరింగ్ కాలేజి తక్షణమే మంజూరు చేయాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో

నాలుగు మండలాలకు సంబంధించినటువంటి విద్యార్థులకు ఒక సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి.

దూర ప్రాంతం నుంచి కాలేజికి వస్తున్నటువంటి ఈ విద్యార్థులకు ఉదయం సాయంత్రం వాళ్లకి అనుకూలంగా బస్సులను ఏర్పాటు చేయాలి .

ఈ కార్యక్రమంలో బహుజన యువగలం ఫౌండర్ చెరుకూరి రాజు ,బహుజన యువ గళం అధ్యక్షుడు జంగిలి ప్రశాంత్,అడ్వకేట్ సతీష్,నాయకులు వెంకట్ ముదికొండ, రాజేష్, చిరు భరత్, కళ్యాణ్,జీవన్,తదితరులు పాల్గొన్నారు.

## మహాగణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



**మహబూబాబాద్ జిల్లా బయ్యారం శుభ తెలంగాణ :** మండల కేంద్రంలోని ఆంధ్ర బ్యాంకు రోడ్ కోటి సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటి సెంటర్ ఫ్యామిలీ మెంబర్స్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# రెండు శతాబ్దాల క్రితమే రాడికల్ ఫెమినిస్ట్ గురజాడ...




**హైదరాబాద్,సెప్టెంబర్22, (శుభ తెలంగాణ)** గురజాడను, ఆయన సాహిత్యాన్ని స్మరించుకోవడమంటే గతాన్నీ, వర్తమానాన్నీ, భవిష్యత్తునీ చర్చించుకోవడమేనని అది గురజాడలోని దార్శనికతకు నిదర్శనమని హెచ్ సి యు సోషియాలజీ ప్రొఫెసర్ గుండెమెడ నాగరాజు వ్యాఖ్యానించారు. గత రెండు రోజులుగా జరుగుతున్న మహాకవి గురజాడ అప్పారావు జీవితం రచనలు జాతీయ సదస్సులో భాగంగా రెండవరోజు శుక్రవారం ఉదయం అంతర్జాల సదస్సు ప్రారంభ సభలో ఆచార్య గుండెమెడ నాగరాజు కీలకోపన్యాసం చేశారు.గురజాడ అప్పారావు రెండు శతాబ్దాల క్రితమే రాడికల్ ఫెమినిస్ట్ భావజాలాన్ని వ్యాప్తి చేశారని ఆచార్య నాగరాజు వ్యాఖ్యానించారు. గురజాడ చిత్రించిన కన్యక పాత్ర ఆత్మ స్వీయ రక్షణలో భాగంగానే చూడాలని, ఆ నాడు రాజరిక నియంతృత్వ ధోరణిని తిరుగుబాటు చేసే సామాన్య స్త్రీకి ప్రతీక ఆయన అన్నారు.గురజాడ అప్పారావు గారు మా ముత్తాత కావడం మా జీవితంలో ఒక అదృష్టమని ఆ వంశంలో పుట్టినందుకు తాము ఎంతో గర్వపడుతున్నామని ముఖ్య అతిథిగా పాల్గొన్న గురజాడ ముని మనవరాలు,గురజాడ ఫౌండేషన్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు గురజాడ అరుణ అన్నారు. నేడు ఆయన జీవితం, ఆయన రచనలు ప్రజలు సొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు.

అసమ్మతి పత్రం చాలావిలువైనదని గురజాడ అప్పారావు భావించేవారని ఆయన మునిమనవడు గురజాడ రవీంద్రుడు చెప్పారు. రెండు రోజులుగా జరుగుతున్న గురజాడ అప్పారావు జీవితం రచనలపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా గురజాడ రవీంద్రుడు పాల్గొని మాట్లాడారు. గురజాడ విశిష్ట అతిథిగా ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి, గౌరవ అతిథులుగా ఆచార్య జె.వి.రమణ, ఆచార్య శ్రీపురం యజ్ఞశఏఖర్ పాల్గొన్నారు. ఈ ప్రారంభ సభకు ఆచార్య ఎం.గోనానాయక్, ముగింపు సభకు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. మధ్యలో వివిధ సమావేశాలకు ఆచార్య డి.విజయలక్ష్మి, డా.భూక్య తిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి అధ్యక్షులు సుమారు ముప్పై పత్రాలు సమర్పించారు.ముగింపు సదస్సులో కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు, భాషాశాఖ డైరెక్టర్ ఆచార్య ఎం.రామనాథంనాయుడు సమాపనోత్సవ ప్రసంగం చేశారు. విశిష్ట అతిథిగా గురజాడ ఫౌండేషన్ ఇండియా కార్యదర్శి పి.గోవిందరావు, గౌరవ అతిథులుగా ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డా.ఖాసీం పఠాన్ ఖాన్, డా.సుంకరగోపాల్ పాల్గొన్నారు. ఈ రెండు రోజులు సదస్సులో గురజాడ జీవితం, సాహిత్యం, భావజాలం, భాషాదృక్పథం, గేయాలు, కన్యాశుల్కం నాటకం తదితర అంశాలపై డా.చిల్లర భవానీ దేవి, రామరాజు విశాలాక్షి, డా.శైలమ్మ, డా. స్వర్ణలత, డా.వైరాగ్యం ప్రభాకర్, మొగిలిచెండు సురేష్ తదితరులు సుమారు నలభై ఐదు పత్రాలను సమర్పించారు. ఈ నివేదికను సదస్సు సహ సంచాలకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు నివేదించారు. ఈ సదస్సులో డా.సంగీతరావు, డా.అనంత శంకర్, డా.రాగ్యా నాయక్, మధుసూదన్ దయాకర్, వనజ, ఈర్ల కమలాకర్ , తుళ్లూరు రవి, నవీన్, ప్రసూన, భూక్య కాశీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యవతి రాథోడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బండారి లక్ష్మారెడ్డి...



**హైదరాబాద్, సెప్టెంబర్ 22,(శుభ తెలంగాణ)** రాష్ట్ర గిరిజనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, కౌకొండ జగన్, నిదనకవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్ పంపిణీ

**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని మతాలు, కులాల అభివృద్ధికి ఇతోధిక కృషిచేస్తున్నారు. సరికొత్త సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో అందరి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. మైనార్టీ ఆడబిడ్డల పెండ్లిళ్ల కోసం షాదీముబార్ ద్వారా లక్ష రూపాయలు అందజేస్తున్నారు. అలాగే, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసి, ఆ బిడ్డల విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నారు. తాజాగా నిరుపేద మైనారిటీ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా మరో సరికొత్త కార్యక్రమానికి తెలంగాణ సర్కారు శ్రీకారం చుట్టింది. కేసీఆర్ కానుక పేరుతో నిరుపేద మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్ పంపిణీ కార్యక్రమం మరిపెడ మండలంలో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ 8 మంది మైనార్టీ మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



నర్సింహులపేట మండల ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైదం దెవెందెర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా నాయకులు సత్తిరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరన్న, సర్పంచ్ యాకన్నా, మైనారిటీ నాయకులు మాధర్, గౌస్, జాఫర్ మైనారిటీలు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షుల నియామకం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండేమోని జయమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం యాచారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మోతేకాని మంజుల,ఉపాధ్యక్షురాలిగా నందిని నియమించారు. ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి తన తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగడుతు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ మహిళా తల్లులను ఐక్యం చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో పనిచేసే వారికి పదవులు వస్తాయని, కష్టపడి పనిచేసే కార్యకర్తల అందరికీ గుర్తింపు ఉంటుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మండల మహిళా విభాగానికి అధ్యక్షురాలిగా నియమించినందుకు పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, మండల వైస్ ఎంపీపీ కొడవటికంటి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు మస్కు నరసింహ,మహిళా నాయకురాలు అమృత సాగర్,బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుబ్బురు మల్లిక, మండల యువజన అధ్యక్షులు గౌరారం వెంకటరెడ్డి, ఎంపీటీసీ కొర్ర అరవింద్ నాయక్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ మోటే శ్రీశైలం, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండురంగారెడ్డి,గడలా మాదవి మల్లేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోరే జగదీశ్, తాడిపర్తి సర్పంచ్ దుసా రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బినమోని యాదగిరి, ఉపాధ్యక్షుడు పాండు,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు భేష్

- విజేతలుగా నిలిచిన పలు పాఠశాలల విద్యార్థులు
- విద్యతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం



**శుభ తెలంగాణ :** వలిగొండ మండల కేంద్రంలో 67వ వలిగొండ మండల స్థాయి అండర్ 17 బాల బాలికల స్కూల్ గేమ్స్ క్రీడల్లో భాగంగా స్థానిక ఎస్వీ జడ్పిహెచ్ఎస్ వలిగొండ మైదాన ప్రాంగణంలో జరుగుతున్న క్రీడోత్సవాల్లో వాలీబాల్ బాలికల విభాగంలో ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ వేములకొండ, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ టేకుల సోమవారం, కబడ్డీ బాలికల బాలికల విభాగంలో ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ టేకుల సోమారం, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ వెలువర్తి, మరియు ఖో ఖో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్ లోతుకుంట, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ సంగెం, మరియు బాలికల విభాగంలో ప్రథమ బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్ లోతుకుంట, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ సంగెం జట్లు గెలుపొందాయి.

ఈ క్రీడల్లో మండల గ్రామ ఉపాధ్యాయులు జి చండీదాస్, జి స్వామిరాజు, ఏ మల్లేశం, సత్యవతి, కే జయరాణి, కే మమత, ఐలయ్య మరియు పాల్ ను పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ గాజుల శోభ ప్రసాదరావు



**శుభ తెలంగాణ :** గ్రామీణ ప్రాంతలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గాజుల శోభ ప్రసాద్ రావు అన్నారు శుక్రవారం పెద్ద వంగర మండలం కోరిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు పల్లె దావకాన వైద్య అధికారి రాజు కుమార్ మరియు

ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి పూజిత ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించీ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బాబు , ఆశ వర్కర్ జిట్టే పుష్పమ్మ , పంచాయతీ కార్యదర్శి రజిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నా బయలుదేరిన కల్లుగీత కార్మికులు

**శుభ తెలంగాణ :** హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద కల్లుగీత కార్మికుల మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం మండల కేంద్రం నుండి మండల అధ్యక్షుడు అననపురం రవి ఆధ్వర్యంలోని కళ్ళు గీత కార్మికులు హైదరాబాదుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రచకొండ వెంకన్న, అంజయ మొగులగాని హరేష్, కొయ్యేటీ. యాకన్నా,గురువయ్య, రవి,వెంకట స్వాములు,శోభన్,ప్రసాద్ శీను,శోభన్, శేషగిరి,వెంకన్న నారాయణ,యాకన్న, సోమయ్య, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీ విద్యార్థులకు డీఎస్సీ నోటిఫికేషన్ తీవ్ర నిరాశను మిగిల్చింది

- భద్రాద్రి జిల్లా ఆదివాసీ నిరుద్యోగ జెఏసి నాయకులు కుంజా చిన్నబాబు దొర డిమాండ్
- మిని డీఎస్సీ వద్దు - మెగా డీఎస్సీ కావాలి

**అశ్వారావుపేట నియోజకవర్గం శుభ తెలంగాణ :**ఈరోజు దమ్మపేట మండల కేంద్రంలో మండల ఆదివాసి విద్యార్థి జేఏసీ అధ్యక్షులు మడకం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా ఆదివాసీ నిరుద్యోగ జేఏసీ నాయకులు కుంజా చిన్నబాబు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ కోటి ఆశలతో ఎదురుచూసిన నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లాలో ఆదివాసీ నిరుద్యోగులే ఎక్కువగా ఉన్నారని కానీ ప్రభుత్వం విడుదల చేసిన ఖాళీల వివరాలు ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 185 ఖాళీలు ఉంటే అందులో అన్ని కేటగిరీల కంటే ఎస్టీ కేటగిరికి అతి తక్కువ పోస్టు (%వాా,వా+ు% మొత్తం 17 ఖాళీలు) మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్ 10% పెంచుతామంటు మభ్యపెట్టి, 100% శాతం ఉద్యోగాలు స్థానికంగా ఉన్న ఆదివాసీలకే దక్కాలని వున్న జి.వో నెంబర్ 3ను ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్వీర్యం చేసిందని, ఈ జీవో సుప్రీంకోర్టులో రద్దవడం వలన ఆదివాసీ నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు పదోన్నతుల కల్పించకుండా ఈ ప్రభుత్వంతీవ్ర నష్టం చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న ఆదివాసీ విద్యార్థులకు ఈ నోటిఫికేషన్ తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి సమాజంలో ఆదర్శవంతంగా వుంటూ, భవిష్యత్ తరాలను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం మొండిచేయి చూపించిందని, ఇన్ని రోజులు తమ తల్లిదండ్రులపై ఆధారపడి ఉద్యోగాలకు ప్రిపరేషన్ అయ్యామని ఇప్పుడు తమ తల్లిదండ్రులకు,బంధువులకు మోహం చూపించుకునే పరిస్థితిలేక నిరుద్యోగులు మానసికమైన క్షోభను అనుభవిస్తున్నారని తమ బాధను వ్యక్తం చేశారు. వెంటనే ఈ మినీ డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేసి ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మెగా డీఎస్సీ 13వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల ఆదివాసి విద్యార్థి జేఏసీ అధ్యక్షులు మడకం ప్రసాద్ మాట్లాడుతు ఐ.టి.డి.ఎ ల ద్వారా ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. జివో నెం.3 పునరుద్ధరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసి ప్రజాప్రతినిధులందరూ ఆదివాసీ నిరుద్యోగుల పక్షాన నిలబడాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు,



ఆదివాసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ఆదివాసి ఎమ్మెల్యేలు ట్రైబల్ అడ్వైజర్ కమిటీ (%ూాజ%) ద్వారా తీర్మానం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ పాలక ప్రభుత్వం ఆదివాసీల పట్ల సవతితల్లి ప్రేమను మానుకోవాలని లేనియెడల నిరుద్యోగులంతా కలిసి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సోయం వెంకటేశ్వరరావు, వెలకం బాబురావు, కోర్స వెంకటేశ్వరరావు, కుర్సం చిన్నరాజు , వంకా ప్రశాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణ

- రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో



**వలిగొండ శుభ తెలంగాణ :**భారత ప్రధాని నరేంద్ర మోదీ 73 వ జన్మదినం పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏలూరి శ్యామ్ పిలుపు మేరకు ఏలే చంద్ర శేఖర్ సహకారం తో భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులు రేగూరి అమరేందర్ ఆధ్వర్యంలో సేవా పక్వాడా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రోజున వలిగొండ మండల కేంద్రంలో లలిత కలెక్షన్ వద్ద రక్తదాన శిబిరం ను ఏర్పాటు చేసి కార్యకర్తలు రక్త దానాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పి వీ శ్యామ్ సుందర్ రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇన్చార్జ్ చందా మహేందర్ గుప్తా , రాష్ట్ర నాయకులూ సీఎన్ రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి గౌడ్,బిక్షం గౌడ్, ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్,పిట్టల అశోక్, నక్రేకంటి మోగులయ్యా,రాచకొండ కృష్ణ, శీలోజు శ్రీరాములు,కణతాల అశోక్ రెడ్డి,రాస వెంకట్,మైసోల్ల మత్యగిరి, భచ్చు శ్రీనివాస్, బోళ్ళ సుదర్శన్,మారోజు అనిల్ కుమార్, దోగిపర్థి సంతోష్ బీజేవైఎం జిల్లా సెక్రెటరీ గండికోట హరికృష్ణ,దుర్గయ్యా,పొలు నాగయ్య,మంద నరసింహ,బొడిగే ఆనంద్ ,పాక పుల్లయ్య,మహేష్,జంగయ్య,మురళి, నరేందర్ రెడ్డి,బాషావాడ బిక్షం తడితరులు పాల్గొన్నారు

## దశదినకర్మకు హాజరైన భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై మరణించిన దంపతులు బండ జంగమ్మ బండ అంజయ్య, వారి యొక్క దశదినకర్మ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులకు1 లక్ష రూపాయలు అందజేసి వారినీ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఎల్లవేళలా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్ మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజభర్దన్ రెడ్డి.పిఎసిఎస్ చైర్మెన్ సురకంటి వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ గూడూరు శివశాంత్ రెడ్డి కొమురెల్లి సంజీవరెడ్డి వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి సర్పంచ్ బోల శ్రీనివాస్ ఎంపిటిసి పల్సం రమేష్ గౌడ్ బెలిదే నాగేశ్వర్రావు మైనార్టీ మండల అధ్యక్షులు సలీం గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల నాగరాజు మచ్చ గిరి గుట్ట మాజీ ధర్మకర్త పోలేపాక బిక్షపతి బిఆర్ఎస్ నాయకులు కనకల కృష్ణయ్య బోడిగే చందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరు పాల్గొన్నారు

## పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

డి ఎం ఎఫ్ టి నిధుల తో సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**టేకులపలి శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం లోని పలు గ్రామ పంచాయతీలలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గ్రామ పంచాయతీలలో డి ఎం ఎఫ్ టి నిధులతో అంతర్గత సిసి రోడ్లు లను ప్రారంభించిన ఎమ్మెల్యే టేకులపల్లి మండలంలోని రోల్లపాడు గోలియా తండా లక్ష్మీపురం పాత తలకలపూడి తలకలపూడి తార్య తండా రాంపురం పేగళ్లపాడు దాస్ తండా పంచాయతీలలో పాల్గొని రోడ్లను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు ఎంపీపీ భూక్య రాధా వరప్రసాద్ మండల ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ రామా నాయక్ కిషన్ నాయక్ బాలు నాయక్ శ్యామ్ లక్కీ నేని సర్పంచ్ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## డబల్ బెడ్ రూమ్లలో కుంట్లూర్ ప్రజలకు న్యాయం చేయాలి..

- కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్..





**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పూర్తిగా అవకతవకలు జరిగాయని స్థానిక కుంట్లూర్ ప్రజలకు కాకుండా ఎక్కడో వున్న చార్మినార్ ప్రాంతవాసులకు 500 ఫ్లాట్లు, చంద్రాయన్ గుట్ట ప్రాంతవాసులకు 500 ఫ్లాట్లు, మలక్ పేట వాసులకు 168 ఫ్లాట్లు కేటాయించడం జరిగినది. కుంట్లూర్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆ ప్రాంత వాసులకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని పెద్ద అంబర్పేట్ లోని కుంట్లూర్ కౌన్సిలర్స్ అడగడం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు వలన కుంట్లూర్ గ్రామ ప్రజలకు పూర్తిగా అన్యాయం జరుగుతున్నదని డబుల్ బెడ్రూమ్ లపై జరిగే అవకతవకలను వ్యతిరేకించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు కందాడ సుప్రసేన రెడ్డి, జోర్క శ్రీరాములు, గుర్రం దామోదర్ రెడ్డి, గుర్రం శ్రీధర్ రెడ్డి, గిరిధర్ లను హయత్ నగర్ పోలీస్ వారు హౌస్ అరెస్ట్ చేయడం జరిగినది.

## సూర్య దినపత్రిక కార్యాలయాన్ని ప్రారంభించిన అర్ధ వెంకట్ రెడ్డి

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని బాలాజీ రామకృష్ణ దేవాలయం ఎదురుగా సూర్య దినపత్రిక మండల కార్యాలయాన్ని శుక్రవారం బిజెపి మండల పార్టీ నాయకులు అర్ధ వెంకట రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం సమాజంలో జరుగుతున్న నిజాలను వెలికితీస్తూ ప్రజలకు చేరవేస్తున్న సూర్య దినపత్రిక అంచలంచలుగా ఎదుగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక ఉమ్మడి జిల్లా స్టాపర్ సత్యనారాయణ, సూర్య దినపత్రిక అడ్వటైజ్ మేనేజ్మెంట్ సుధీర్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు దండ హిమబిందు అరుణ్ కుమార్, బత్తుల రాజ్యలక్ష్మి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,స్థానిక నాయకులు ఉప్మాకుల రమేష్ గౌడ్, కేశిడి సత్తిరెడ్డి,ఆనంద్ రెడ్డి,బండారు నరసింహ,ఆవుల యేసు,మన్నే ప్రభాకర్ రెడ్డి,ధర్మారెడ్డి,చింతల మధుసూధన్ రెడ్డి, పబ్బతి లక్ష్మయ్య, మన్నె ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి,



సత్యనారాయణ రెడ్డి, మాందూరి గాలయ్య, ధర్మారెడ్డి, చేవగొని రమేష్ గౌడ్, బ్రమ్మయ్య,మార్గం వెంకటేష్, మార్గం నరసింహ,గునమోని లింగస్వామి, బొమ్మిరెడ్డి జీవన్ రెడ్డి, గుణమోని కృష్ణ, స్థానిక పాత్రికేయులు ముత్యాల హనుమంత్ రెడ్డి, తూర్పునూరి మల్లేష్ గౌడ్, సాయిలు గౌడ్,బొడిగే ప్రభాకర్ గౌడ్, కనకమోని శ్రీనివాస్, సిలువేరు శ్రీనివాస్, ఊదరి మహేష్, ఆరుట్ల లింగస్వామి ఎస్.కె రఫీక్, అంతటి రాజేష్ గౌడ్, బోదుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బి అర్ ఎస్ లో చేరిన పెద్ద వంగర మండలం కొరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, నాయకులు!

- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి.



**(పెద్దవంగర మండల శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం కోరిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సాకి సోమ రాములు, మరికొందరు ఆ పార్టీ సీనియర్ నాయకులు గొడుగు అంజయ్య, నీరటి సోమయ్య, సాకి రాములు, నక్క దయాకర్, సాకి రవీందర్, మట్టపల్లి చిన్న వెంకన్న తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరిలో జరిగిన ఒక కార్యక్రమంలో వారంతా బి.ఆర్.ఎస్ లో చేరారు. ఈ సంధర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, ప్రభుత్వము అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయి ఇతర పార్టీల నుండి భారీగా బి అర్ ఎస్ లోకి చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం దక్కుతుందన్నారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము బి అర్ ఎస్ లో చేరామన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి విజయం కోసం పని చేస్తామని చెప్పారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామానికి చెందిన ఊట్కూరి రామనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని భావనతో వారి కుల పెద్దలంతా కలిసి శాలివాహన సంఘం తరఫున 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిలువేరు, బాలయ్య సిలివేరు మహేష్ ఊట్కూరి రాజు, ఉట్కూరి జానీ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

**మృతుని కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయం అందజేత**

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**నేలపట్ల చేనేత సహకార సంఘంలో సభ్యుడు అయిన గుర్రం శ్రీధర్ అనే చేనేత కార్మికుడు గురువారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న చేనేత సహకార సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కింద 50 వేల రూపాయల విలువ గల చెక్కును శు క్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే ఐదు లక్షల రూపాయల చేనేత భీమా ను 10 రోజుల లోపు అందజేస్తామని మృతుని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తడాకా పారిజాత మోహన్, మాజీ సర్పంచ్ తడాకా రామాంజనేయులు, కార్యదర్శి గుర్రం కృష్ణ, డైరెక్టర్లు యాదగిరి, రాములు, సక్కుబాయి, జయమ్మ, గ్రామ కుల సంఘం నాయకులు, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ చిందం బాలరాజు, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సంజీవ తదితరులు పాల్గొన్నారు.



శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
23 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in



# ఘనంగా విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించిన డాక్టర్ శ్వేత ప్రియాంక సుదీర్ దంపతులు



**చౌటుప్పల్ శుభ తెలంగాణ** :చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి రాంనగర్ లో అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి చౌటుప్పల్ పురపాలక కేంద్రానికి చెందిన డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ దంపతులు శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వారి చేతుల మీదుగా భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెవ్వగొని వెంకటేష్ ,చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు ,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ఒకరోజు దీక్ష..




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ** : ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ 5,177 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఒకరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గుండె శివ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారత స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్న 5177 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, ప్రగతి భవన్, కలెక్టరేట్ల్లో ముట్టడించాం అయినా ప్రభుత్వం దిగిరాకపోవడంతో ఒక్కరోజు దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఒకరోజు దీక్షకు మద్దతుగా సిపిఎం, కెవిపిఎస్, కాంగ్రెస్ నాయకులు కనకయ్య, నరసింహ, నల్ల ప్రభాకర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండలం ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వంశి, నాయకులు వేణు, సాయి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**శుభ తెలంగాణ** : తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని ఆనంద గార్డెన్స్ లో బీఆర్ఎస్వి సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్ బాబు తండ్రి కల్లెట్లపల్లి రాములు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్.వారి వెంట రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు మరియు మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు,రైతు బంధు సమితి సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వివిధ పార్టీల నుంచి బిజెపి పార్టీలోకి చేరికలు

**కండువా కప్పి ఆహ్వానించిన సి ఎన్ రెడ్డి**



**శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని అరూర్ గ్రామంలో వివిధ పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలోకి రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరడం జరిగింది. ఈ సందర్భంగా సిఎన్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపిలో చేరడానికి ప్రజలు మక్కువ చూపుతున్నారని ఆయన అన్నారు ఇప్పటికే కేసీఆర్ పాలనతో విసిగిపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు గందరగోళ పరిస్థితుల్లో పడి ఉన్నారన్నారు. అందుకోసం ప్రజల అభీష్టం మేరకు బిజెపి పార్టీ చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలు ఆస్వాదిస్తున్నారని అందుకోసం శుక్రవారం రోజున అరూర్ గ్రామం నుండి కూడా మారు 40 మంది వరకు గౌడ సంఘం సభ్యులంతా వివిధ పార్టీలను వదిలి బిజెపి పార్టీలో చేరడం జరిగిందని ఆయన తెలియజేశారు. పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించి కండువాతో స్వాగతం పలకడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో పాండాల కుమారస్వామి, కొప్పుల దాసు ఎర్రగుట్ట, గుండె గాని లక్ష్మణ్, ఎర్ర నరసింహ కళ్లే అంజయ్య, ఎర్ర చిన్న గుట్ట ,పాండాల సత్తయ్య ,నల్ల సత్తయ్య, నల్ల రాములు, అంబాల ఎల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# పలు అభివృద్ధి పనులపై, భూ సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం

- రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ హరీష్
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి సమీక్షించిన కలెక్టర్



**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ** :ఇబ్రహింపట్నం నియోజకవర్గ పలు అభివృద్ధి పనులపై,భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ తెలిపారు.నియోజకవర్గ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తో కలిసి ఆర్డిఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ గ్రామాల వారిగా ఉన్న భూసమస్యలపై అధికారులతో కలెక్టర్, ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిఉండి పహాణీలలో నమోదైన భూమిని సాగుచేసుకుంటున్న వారిని గుర్తించి వారికి తగ న్యాయం చేసేవిదంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా కలెక్టరు విన్నవించారు. ఇబ్రహీంపట్నం భాగాయత్ సైదాబడ్ కంచెలో వివిద రక్షణ రంగ సంస్థలకు కేటాయించిన భూమిపోగా మిగిలిన వారికి ధరణి ద్వారా పాసుపుస్తకాలు అందజేయాలని కలెక్టర్ కు నివేదించగా సమగ్ర నివేదిక పంపాలని ఆర్డీవో అనంతరెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. దండుమైలారం హాపీజ్ ఫుల్ 230 ఎకరాల పొలం పట్టాభూమి రైతులకు కొత్త పాసుపుస్త కాలు అందజేయాలని కోరారు. నాగనపల్లి రామోజీ ఫిల్మ్ సిటి ప్లాట్లు భూమి బయట తీసుకొని సర్టిఫికెట్లు గల వారందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాని సూచించారు. కోహెడ పిల్లిపట్ట భూమి, బాటసింగారం రాజిస్టిక్ పార్కు రైతుల ప్లాట్లు, నివాసస్థలాలకు భూముల గుర్తింపు కాగజ్ ఘట్, ఆరుట్ల, శేరిగుడ భూవిస్తీర్ణం హెచ్చుతగ్గుల సమస్యలు ప్రత్యేకాధికారుల నివేదికల ద్వారా పరిష్కరించాలని నిర్ణయించారు. మల్టీస్ గూడా రైతులు భూసమస్య కొలిక్కి వచ్చిందని, కలెక్టర్ కార్యాలయం ద్వారా సిసిఎల్ఏకి సమగ్ర నివేదిక పంపించామని త్వరలోనే పరిష్కారమవుతుందని,కలెక్టర్ ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో కొన్ని గ్రామాలతో ప్రజలను మభ్యపెట్టడానికి నివాసస్థలాల సర్టిఫికెట్లు ఇచ్చారని కానీ వారికి ప్లాటు కేటాయించలేదని వారికి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా కోరారు. కాగజ్ ఘట్ కు చెందిన అసైన్డ్ రైతులకు కొత్త పాసు పుస్తకాలు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని సమావేశం నిర్ణయించారు. భూదాన భూములుగా కొత్తగా తెలుగులోకి వచ్చిన వాటిపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి పంపి రైతులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ధరణి సంబం దిత సమస్యలు రైతులు నేరుగా ఆర్డీవో తహశీల్దార్లకు వివరించాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంతరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, తహశీల్దార్లు అన్వర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్, రవీంద్రదత్తు, వెంకటేశ్వర్లు, సర్వేయర్లు, ఎంపిపి కృపేష్, వైస్ చైర్మెన్ ఆకుల యాదగిరి, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# గద్దర్ సంతాప సభలో పాల్గొన ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్ శుభ తెలంగాణ** :నర్సాపూర్ పట్టణంలో కళాకారుల అధ్వర్యంలో ఎర్పాటు చేసిన మెదక్ జిల్లా తూప్రాన్ ముద్దుబిడ్డ, ప్రజా యూద్యానౌక గద్దర్ సంతాప సభలో పాల్గొని,సభను ఉద్దేశించి ప్రసగించారు పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్, గద్దర్ కుమార్తె వెన్నల,కళాకారులు,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు



# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**వలిగొండ శుభ తెలంగాణ** :వలిగొండ పట్టణ కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైల్ల రాజా వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, కీసర్ల సత్తిరెడ్డి బిసి సెల్ అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# వంట కార్మికుల జీతాలు పెంచాలి

- యలమల గోపీచంద్
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**శుభ తెలంగాణ** :దేవరకొండ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయడంలో ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ అన్నారు. ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్నటువంటి వంట చేసే కార్మికులకు సకాలంలో జీతాలు అందజేయక అనేక సంవత్సరాలుగా అదే జీతాలు అందజేస్తూ జీతాలు పెంచకుండా ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి కార్మికులు రెండు రోజుల నుండి ధర్నా నిర్వహించడం జరిగింది,ఈ కారణంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేయడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు, కాబట్టి ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వము మొద్దు నిద్రను వీడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికుల యొక్క జీతాలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని డిమాండ్ చేశారు .




# కష్టం ఎక్కడ ఉంటే అక్కడ ఉండేదే బి.యన్.రెడ్డి ట్రస్ట్

- ట్రస్ట్ నుండి పదివేల ఆర్థిక సహాయం
- ఆపదలో ఉండే ఆదుకునే ఆపద్బాంధవుడు
- బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ** :సమస్యలు ఉండేవారిని ఆదుకోవడంలో బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ముందుంటారు.మరోసారి మానవత్వాన్ని చాటిచెప్పారు.యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు నాగేష్ చారీ కుమార్తె పూర్ణిమ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో తల్లిదండ్రులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలు పూర్ణిమ గురించి స్థానికుల ద్వారా విషయం తెలుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించి వారి కుటుంబానికి వైద్యం కోసం అయ్యే ఖర్చుల నిమిత్తం కొరకు తన వంతుగా తక్షణ సహాయం కింద 10,000 రూపాయలు అందజేయడం జరిగింది..అలాగే వారికి ధైర్యాన్ని ఇచ్చి కుటుంబానికి ఎల్లవేళలా బి ఎన్ ఆర్ ట్రస్ట్ అండ దండ వుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్,గ్రామ కరోబార్ నూకం మహేందర్,సీనియర్ నాయకులు ముచ్చర్ల వెంకటరమణ పాల్గొన్నారు.

# బాయ్ బాయ్ గణేశ బోలో గణేష్ మహారాజ్ కీ జై



**శుభ తెలంగాణ** :సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండల్ కర్చల్ గ్రామంలోని గణపతి నిమర్జనం నిర్వహించినారు. గ్రామంలోని ఊరు మొత్తానికి ఒకే గణపతిని పెట్టి పూజించడం జరుగుతుంది. ఇందులో.రాయికోడ్ మండలం రాష్ట్రీయ బసవధల్ అధ్యక్షులు దాడువై పవన్ కుమార్ గారు మాట్లాడుతూ మాగ్రామంలో ఒకే ఒక్క గణేష్ పెట్టి పూజించడం మరియు పిల్లలు పెద్దలు కలిసి ఆటపాటలతో కోలాటంలతో భజనలతో ఇలా నిమజ్జనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. తన చిన్నతనం నుంచి ఇలాగే ఒకే ఒక గణపతిని గ్రామంలో పెట్టి, ఐదు రోజుల తర్వాత అన్నదానం కార్యక్రమం చేసి ఐదో రోజు సాయంత్రం ఆటపాటలతో డప్పులతో కోలాటాలతో కోలాటం లాడుతూ చిన్నల్లు పెద్దలు మరియు గ్రామ పెద్దల సమక్షంలో లడ్డు అరాసు చేసి నిమజ్జనం చేయడం జరుగుతుంది. గణేష్ నిమజ్జనంలో కర్చల్ గ్రామంలోని. శ్రీరాంసేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మరియు జై భవాని ఉత్సవ కమిటీ సభ్యులు సహకారంతో మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి ఎంతో ఆనందంతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేయడం జరిగింది. అని వారు తెలుపడం జరిగింది.శ్రీరాంసేన ఉత్సవ కమిటీ సభ్యులు పట్లోళ్ళ నర్సింహారెడ్డి. బోయిని అనిల్ కుమార్.గొల్ల మల్లేశం. గంప సంగమేశ్వర్. గాండ్ల సాయి కుమార్. గరూపల్లి సోమాశేఖర్.పట్లోళ్ళ జగన్ రెడ్డి. గాండ్ల అశోక్. మొమిటీ మల్లికార్జున్. బాగిలి శ్రీధర్. మంగలి భాస్కర్. చాకలి అనిల్ కుమార్. కప్పాలి నర్సింహా.పూజారి జగదీశ్వర్.తదితరులు పాల్గొన్నారు.

# కుంభం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ** : చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు కుంభం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను చింతపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం గొడుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు ,పాల్గొని శాలువతో శ్రీనివాస్ రెడ్డిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు యువకులు పాల్గొన్నారు పాల్గొన్న వారిలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కుక్కడపు రామకృష్ణ,వేన్నం శేఖర్,శివకుమార్, దావ శీను, సముద్రాల.నగేష్, కుందేళ్ళ చెన్నయ్య,శ్రీశైలం, కొట్టం శ్రీశైలం,బైకని వీరయ్య, మల్లారెడ్డి,ఉప్పరమోని కిరణ్,శీను, గుండ్లపల్లి లక్ష్మణ్,చీమల వెంకటేష్ పాల్గొన్నారు

# డీఎస్సీ అభ్యర్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

- TPTF పెద్ద వంగర మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్



**శుభ తెలంగాణ :**శాంతియుతంగా తమకు న్యాయం చేయాలని వివిధ జిల్లాలలో కలెక్టరేట్ కు ర్యాలీగా వెళ్లి మెమోరండం ఇవ్వడానికి ప్రయత్నించిన డీఎస్సీ అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టి పి టి ఎఫ్) పెద్ద వంగర మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్ ,జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య ఖండిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మిని %ణూజ% కాకుండా మెగా %ణూజ% ని నిర్వహించాలని 13వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.జిల్లాలపునర్విభజన తర్వాత రాస్తున్న మొదటి డీఎస్సీ కావడం వివిధ జిల్లాలలో పోస్టుల కంటే ఖాళీ స్థానాలే ఎక్కువగా కనిపించడం తో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని , సామాజిక వర్గాలవారిగా ముఖ్యంగా పురుష అభ్యర్థులకు పోస్టులే లేకపోవడం వలన తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని,ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పోస్టులను పెంచి వారికి న్యాయం చేయాలనికోరుతున్నాము .అభ్యర్థుల వినతి మేరకు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మొత్తం ఖాళీలను బహిర్గతం చేసి పూర్తిస్థాయిలో డీఎస్సీ నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (%ుఖీ%) పెద్ద వంగర మండల శాక పక్షాన డిమాండ్ చేస్తున్నాము.నిజానికి అలా చేసినప్పుడే జిల్లాల విభజనకుఒక అర్థం ఉంటుందని లేకపోతే నిరుద్యోగులకు తీవ్రఅన్యాయంజరుగుతుందని ఆందోళనవ్యక్తం చేస్తున్నాము..

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**శుభ తెలంగాణ :**ఈనెల 25వ తేదీన తొర్రూర్ లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను మండలంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని మండల పార్టీ ఇంచార్జి బియ్యాలా సోమేశ్వర్ రావు మరియు మండల %దీ=ా% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర అన్నారు.

న్యూస్ ఇండియా సెప్టెంబర్ 22(పెద్దవంగర మండల రిపోర్టర్ దుర్సొజు రాజశేఖర్ )శుక్రవారం రోజున మండల %దీ=ా% పార్టీ కార్యాలయంలో మండల యూత్ %ఽ%సోషల్ మీడియా సమావేశం ఏర్పాటు చేయడ%శీ% జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని యువతి యువకుల కోసం 10వ తరగతి నుండి పీజీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతి యువకుల కోసం 80 కంపెనీల ద్వారా ఈనెల 25వ తేదీన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది. కావున మండలంలోని యువత అందరు తప్పకుండ పాల్గొనీ ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని యువతను కోరారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ,మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి,మాజీ %ఖీూజూ% వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యకులు కనుకుంట్ల వెంకన్న,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామూర్తి, నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి రాకేష్, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి దేశెట్టి వెంకటేష్,మండల యూత్ ఉపాధ్యక్షులు కుకట్ల యాకన్నా,మండల %ఒఽ% సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి, మండల యూత్ సంయుక్త కార్యదర్శి సుభాష్, వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు, యూత్ %ఽ% సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# గణపతి నవరాత్రులు -మహా అన్నదానం శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో



**శుభ తెలంగాణ :**శుక్రవారం రోజున పెద్దవంగర మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం విజయవంతంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ మహేందర్ ప్రారంభించి, వారు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు కుల,మత బేధాలు లేకుండా కలిసి మెలసి నిర్వహిస్తున్నారు. అన్ని దానాలా కన్న అన్న దానం మిన్న అని అన్నారు. భక్తులు శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు ప్రతి సంవత్సరం ఈ అన్నదనాన్ని ఒక యజ్ఞం లా చేసి విజయవంతం చేస్తారని భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనపురం ప్రవీణ్, వినోద్, పవన్, కృపాకర్, దోనాలా కర్ణాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దీకొండ సతీష్, బీరన్న, మంచినీళ్ల సురేష్, దుర్సొజు రాజశేఖర్, అనిల్, అనపురం సాయి, వినయ్, అజయ్, సర్వ సాయి,రాయరపు స్వామి, ధర్మారపు యాకన్న, దీకొండ లింగన్న, తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి




- నమ్మక ద్రోహం చేస్తున్న బిజెపిని రాజకీయంగా బొందపెడుతాం
- వర్గీకరణ చేయకుండా కిషన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని వస్తారో చూస్తాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా మాదిగ జాతికి నమ్మకద్రోహం చేస్తున్న బిజెపిని రాజకీయంగా బొంద పెడతామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ అన్నారు.నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మార్పీఎస్ కొమ్ము మహేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టర్ ముట్టడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా రావు గళ్ళ బాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ హాజరైనారు.అనంతరం మాట్లాడుతూ కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న మహిళా బిల్లును పార్లమెంట్ లో పెట్టిన కేంద్ర ప్రభుత్వం ముప్పై ఏళ్ళ నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం కోసం పార్లమెంట్ లో బిల్లు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కలెక్టరేట్ ముట్టడిని పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కార్యకర్తలకు పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది.బలవంతంగా నాయకులను అదుపులోకి తీసుకుని వాహనంలో ఆదిబట్ల పోలీస్ స్టేషన్ తరలించారు. బిజెపి అంటే నమ్మక ద్రోహానికి నయవంచనుకు మారుపేరుగా మారిందని అన్నారు.

ముప్పై ఏళ్లుగా మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చాక వర్గీకరణ చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ కార్యకర్తగా పని చేస్తానని చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టించకుండ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణకు వస్తాడో చూస్తామని హెచ్చరించారు.ప్రధానమంత్రితో కిషన్ రెడ్డి ఎందుకు వర్గీకరణ గురించి మాట్లాడం లేదని ప్రశ్నించారు.పార్లమెంట్ సమావేశాలు నేటివరకు ఉన్నందున తక్షణమే బిల్లు పెట్టి బిజేపీ తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చేయకపోతే రాజకీయ నిర్ణయం తీసుకుని బిజేపిని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా మాదిగ, ఉప కులాలు పని చేస్తారని హెచ్చరించారు.

తెలంగాణలో 50 లక్షల జనాభా, 10 % ఓటు బ్యాంక్ ఉన్న మాదిగ, ఉప కులాల ప్రజలను బిజేపీ దూరం చేసుకోవద్దని అన్నారు.

ఇక దశల వారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని బానుప్రసాద్, ఎంఎస్పి సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ,శంకర్రావు మాదిగ, బత్తిన సుధాకర్ మాదిగ, కిరణ్ పూలే మాదిగ, ఉపాధ్యక్షులు కడిగాళ్ల ప్రవీణ్ మాదిగ, సీనియర్ నాయకులు రావుగాళ్ల బాబు మాదిగ,మద్దిలేటి మాదిగ, క్యాసరం శంకర్ రావు మాదిగ బత్తిన సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# గణనాథుని దర్శించుకున్న కుటుంబరావు

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని వినాయక నవరాత్రులు పురస్కరించుకొని శ్రీ రాజ రాజేశ్వరీ దేవాలయ ప్రాంగణంలో కొలువ దీరిన గణనాథుడు పూజలో భాగంగా కుటుంబరావు గణనాథుని దర్శించుకున్నారు ఏకదంతుడి ఆశీర్వాదంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..ఆ విగ్నేశ్వరుదు ప్రజల జీవితాల్లో ఎదుర్కొంటున్న అన్ని విఘ్నాల నుండి విముక్తి కలిగించాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో సోమరాజు ప్రదీప్,గోవింద్ ప్రసాద్, మోర వెంకటరమణ, యాచారం ఆంజనేయులు,రామకృష్ణ, మంచన కార్తీక్,



చంద్రశేఖర్, నాగర్జున, శ్రీనాథ్,శ్రీకాంత్, వంశీ, రవి, తదితరులు పాల్గొన్నారు

# రాజ్ బోడపై చర్యలు తీసుకోవాలి



- చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
- బిఎస్పి మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్ బోడపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో బీఎస్పీ నాయకులతో కలిసి శుక్రవారం చౌటుప్పల్ సిఐ దేవేందర్ కు రాజ్ బోడపై చేసిన ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్య కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అవమానపరిచే విధంగా మాట్లాడిన రాజ్ బోడ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి వ్యక్తిని కించపరిచే విధంగా మాట్లాడే స్థాయి రాజ్ బోడది కాదన్నారు. రాజ్ బోడను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మునుగోడు నియోజకవర్గం మహిళా నాయకురాలు కత్తుల పద్మ, సుక్క రాములు, మాధ రమేష్, పిల్లల మర్రి ప్రశాంత్, తగరం నర్సింహా తదితరులున్నారు.

# పసుపు గణనాథుడికి విశ్వగురు వరల్డ్ సర్టిఫికెట్ ప్రధానం

- అద్భుతమైన కళ నైపుణ్యానికి అరుదైన గౌరవం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**ప్రపంచంలో ఏ కళాకారుడు చేయని గణపతి విగ్రహాన్ని పసుపుతో తన అద్భుత కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి 51 కేజీల బరువుతో పసుపు గణపతిని నెలకొల్పి వరల్డ్ రికార్డు సాధించారు. తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా కాప్రా సర్కిల్ సాయి లీల ఎంక్లేవ్ లో ఏర్పాటుచేసిన పసుపు గణపతికి కందంతరాల ఖ్యాతి లభించడంతో విగ్రహాన్ని పరిశీలించిన ప్రపంచ సంస్థ విశ్వగురు వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందించి బసవరాజు కు ఘనంగా సత్కారం చేశారు .... ఈ సందర్భంగా శిల్పి డాక్టర్ హెూతి బసవరాజ్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలోని ట్రైబల్ ఏరియాలో చెంచుల జీవనశైలిలో కళాత్మక దృశ్యాలను నెలకొల్పానని, నాలుగు ట్రైబల్ జిల్లాలలో కొమరం భీం ఆదిమ వాసుల జిల్లా, కర్నూలు జిల్లా శ్రీశైలం , దేవస్థానం సమీపాన మన్ననూర్, నాగార్జునసాగర్ బుద్ధ విహార్, గోల్కొండ హైదరాబాద్ ట్యాంక్ బండ్, మహాత్మ బసవేశ్వర విగ్రహాలతో పాటు. దేశంలోనే ప్రసిద్ధి చెందిన నాలుగు ప్రభుత్వ




ప్రాజెక్టులలో కళాత్మక చిత్రాలను తయారు చేయడం జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం మాలాంటి కళాకారులను ప్రోత్సహించాలని శిల్పి ప్రభుత్వానికి విన్నవించారు.. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు ఇస్మాయిల్..మాట్లాడుతూ సైనిక్ పురి మణికంఠ పూజ స్టోర్ అధినేత రాకేష్ 51 కేజీల పసుపు సహకారంతో ఏర్పాటు చేసిన గణపతికి, కండంతర ఖ్యాతి రావడం అభినందనీయమని కాలనీవాసులమంతా హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ ప్రతినిధులు కృష్ణ రుషియేందర్, ప్రపుల్ల చంద్రాయి, శ్రీకాంత్, విజయలక్ష్మి, నాగలక్ష్మి,తోపాటు పెద్ద ఎత్తున పాల్గొన్న కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ ప్రజ్ఞ గణేష్ మండలి ఎదుట 1001 సహస్ర దీపాలంకరణ

**శుభ తెలంగాణ :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్లో గణేష్ మండలి మొదటి వార్షికోత్సవం సందర్భంగా మట్టి వినాయకుడిని ప్రతిష్టించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పుట్ట అనిల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని ప్రతిష్టించడం జరిగిందన్నారు.మొదటి వార్షికోత్సవం సందర్భంగా 1001 సహస్ర దీపాలంకరణను మహిళలు పిండితో ఉదయం 12 గంటల నుండి రాత్రి వరకు ప్రమిదాలు తయారుచేసి దీపారాధన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ గణేష్ మండలి సభ్యులు, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ లో ఘనంగా వినాయకుని పూజ, అన్నదాన కార్యక్రమం...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం ఆటోనగర్ ఇసుక లారీ అడ్డా దగ్గర నిర్వహించిన వినాయకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జగదీష్ యాదవ్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఆటోనగర్ అడ్డా ప్రెసిడెంట్ కేసారం బాల్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు ఉమేష్ యాదవ్, తెలంగాణ స్టేట్ లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బి రామ్ రెడ్డి, ఆటోనగర్ లారీ యజమానుల సంఘం అధ్యక్షులు సలీం, ఆటోనగర్ లారీ ఓనర్ యజమానుల సంఘం నాయకులు ఆకుల శ్రీనివాస్, సురివి శేఖర్ గౌడ్, లగ్గొని అంజయ్య గౌడ్, శీను గౌడ్, పట్నం వెంకటేష్ గౌడ్, వంగూరి శ్రీశైలం, ఏర్పుల రాజేష్, లింగుస్వామి, బీసం గిరి యాదవ్, కడారి మల్లేష్, ఆరుట్ల రాజుయాదవ్, చీమల మహేష్ యాదవ్, జనగల యాదయ్య, పాండు గౌడ్, గోవింద్, ఆర్టీసీ యాదయ్య యాదవ్, బచ్చరబోని యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం జరుపుకున్న అంగన్వాడి సెంటర్లు



**శుభ తెలంగాణ :**

జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు పోషక పదార్థాలు మరియు చిరుధాన్యాల ఎంత మోతాదులో ఇవ్వాలని వాటిపై అవగాహన కల్పించారు, గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు చిరుధాన్యాలు మరియు పోషక పదార్థాలపై అవగాహన కల్పించడం జరిగింది, అన్న ప్రసన్న మరియు ఇందులో భాగంగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం మరియు అన్న ప్రసన్నము చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నవారు ఎంపీటీసీ, మరియు స్కూల్ హెడ్మాస్టర్, ఐసిడిఎస్, ఎ సి డి పి, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనడం జరిగింది, అంగన్వాడి సెంటర్ల టీచర్లు బి శోభారాణి, బి లక్ష్మి, డి ఉమారాణి,ఆర్ ఉపేంద్ర, పద్మ, ఆ ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు తల్లులు అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు,

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com